



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 30 ఆగస్టు 2025 పేజీలు 12


# ఇకనైనా గాడిన పడేనా....!

- పైసా లేనిదే ఫైలు కదలదట
- సిబ్బంది చేతివాటంపై ఆరోపణలు
- పీటి రౌండప్‌కు ఎకరాకు లక్షన్నరట..?
- ఫరూఖ్‌నగర్ తహశీల్ కార్యాలయంపై పలు విమర్శలు






ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయం ఫైల్ ఫోటో

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 29): ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు రోజురోజుకు పెల్లుబికుతున్నాయి. సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారంటూ, అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయంటూ బయటపడిన సంఘటనలు మచ్చుకు కొన్ని సదరు ఆరోపణలకు ఆజ్యం పోసేవిగా కనిపిస్తున్నాయి. మిగతా 2లో

## వి.బి.వి.కే సరస్వతీ విద్యాపీఠం వసతి గృహాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

- ఈ వసతి గృహం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు...
- నాణ్యమైన వసతి సదుపాయాలతో విద్యార్థులు శ్రద్ధతో విద్యాభ్యాసం చేయాలి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 29): నాదర్గుల్లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్రం సరస్వతి విద్యాపీఠంలో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు వసతి గృహం కల్పించాలని కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి అన్నారు. మిగతా 2లో

### ముఖ్య మంత్రి సొంత జిల్లాలో

## అన్నదాతలకు యూరియా లేదు

**ధారూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):** ముఖ్య మంత్రి,స్పీకర్ సొంత జిల్లాలో అన్నదాతలకు సరిపడా యూరియా లేక ఇబ్బంది పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం ముందు,ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీ కాంత్ రెడ్డి,మండల నాయకులతో కలిసి చేపట్టిన ధర్నా కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మిగతా 3లో

-మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



## ధ్యాన్‌చంద్ క్రీడా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి..

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ -కలెక్టరేట్‌లో క్రీడా పోటీలు ప్రారంభం




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):** ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా కలెక్టరేట్ లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రారంభించారు. మిగతా 3లో

### మాది మాటల ప్రభుత్వం కాదు

## చేతల ప్రభుత్వం

- పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి రూ.15 లక్షల విరాళం
- ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ



నందిగామ, మేజర్ న్యూస్ ( ఆగస్టు 29): మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమని షాద్ నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను పకడ్బందిగా అమలుచేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో

## వినాయక నిమజ్జనం సురక్షితంగా,శాంతియుతంగా జరగాలి

- అధికారులు సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి : కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 29): జిల్లాలో వినాయక నిమజ్జనం కార్యక్రమం ఎలాంటి సంఘటనలు జరగకుండా సురక్షితంగా, శాంతియుతంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మిక్కిలినేని కలెక్టర్ మను చౌదరి తెలిపారు. శుక్రవారం శామీర్‌పేట్ చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్, అడిషనల్ డీసీపీ పురుషోత్తంతో కలిసి తనిఖీ చేశారు. మిగతా 3లో

## తక్షణమే చేగిరెడీ ఘనపూర్, పిర్జాపూర్ గ్రామాల రోడ్లు మరమ్మతులు చేయండి..!






జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(ఆగస్టు:29): మండల పరిధిలోని చెగిరెడ్డీ ఘనపూర్, పీర్జాపూర్ గ్రామాలకు వెళ్లే రోడ్డు ప్రమాద బరితంగా మారిందని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ కోరారు. షాద్ నగర్ అర్ టీ సి బస్ డిపో నుండి చౌదరి గూడెం వయ చేగీ రెడ్డి ఘనపూర్ ద్వారా పీర్జాపూర్ వరకు రోజు వందల మంది ప్రయాణం చేస్తారని ఆయన తెలిపారు. గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి లు ఓ ప్రకటనలో తెలిపారు. షాద్ నగర్ అర్ టీ సి డీ ఎం. డ్రైవర్లకు ఆ రూట్లో బస్ బాగుంటేనే బస్ లను నడపాలని డి ఎం. ఆదేశాలు జారీచేసింది అని ఆ రూట్లో నడిపే డ్రైవర్లు కండక్టర్లు చెపుతున్నారని గుంజల్ పహాడ్ మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మన షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న దృష్టికి తీసుకుని వెళ్లి న్ ఆ నని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే విర్ల పల్లి శంకరన్న స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టా లని ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు, రైతులు కోరుతున్నారు.

# ఇకనైనా గాడిన పడేనా....!




**మొదటిపేజీ తరువాయి...** అధికారుల తప్పిదం కారణంగానో, దరణి పోర్టల్ పుణ్యమా అని ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా మొదలైన భూ సమస్యల పరిష్కారం రైతులకు తలకు మించిన బారంగా మారింది. ఇదే అదునుగా తహశీల్దార్ కార్యాలయంలో కొందరు సిబ్బంది తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారనే అరోపణలు గుప్పుమంటున్నాయి. ఫరూఖ్‌నగర్ మండలం చిల్కమర్రి గ్రామానికి చెందిన నర్సింహ్మారెడ్డి అనేవ్యక్తి పట్టాదారుడికి సబందం లేకుండా ఓ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన విషయం ఇటీవలె షాద్‌నగర్ నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. ఈ తతంగంలో తహశీల్దార్ కార్యాలయ అధికారుల, సిబ్బంది చేతివాటం ఉందనే విమర్శలున్నాయి. ఈ ఘటన జరిగిన వెంటనే కార్యాలయంలో విదులు నిర్వహిస్తున్న తహశీల్దార్ సుదీర్ఘ సెలవుపై వెల్లడం తదనంతరం ఆ స్థానంలో నూతనంగా మరో తహశీల్దార్ నియామకం కావడం వంటి విషయాలు ప్రస్తుతం షాద్‌నగర్ పట్టణంలో హాట్‌టాపిక్‌గా మారాయి. ఇదే తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఒకరు అసైన్ భూమిని పట్టా చేయిస్తానని రు.14 లక్షలకు డీల్ కుదుర్చుకుని 6 లక్షల రూపాయలకు పైగా డబ్బులు వసూలు చేసిన విషయంలో సరిగ్గా ఏడాది క్రితం బాధితులు నేరుగా వచ్చి అప్పటి తహశీల్దార్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో విచారణ జరిపినా సదరు సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో నేటికి ప్రశ్నార్ధకంగానే ఉంది. ఇదిలాఉంటే అసైన్డ్‌భూమికి సంబందించి విరాసత్ విషయంలో రిజిష్టర్ వీలునామాను అగ్రిమెంట్ కమ్ సేల్ డీడ్ అయ్యిందంటూ ఓ అధికారిని ఏకంగా ఉన్నతాధికారులకు ఇచ్చిన నివేదికలో పేర్కొని అప్పట్లో వార్తల్లో నిలిచారు. ఇదంతా ఒకలా ఉంటే సిబ్బందిపై ఒత్తిడి పెరిగిందని కార్యాలయంలో పనిచేసే కొంతమంది తహశీల్దార్ కార్యాలయం ముందే నిరసన వ్యక్తం చేసి పనులు నిలిపివేసిన ఘటనలో జిల్లా కలెక్టర్ చివాట్లు పెట్టిన సంఘటనలు ఉన్నాయి. భూ సమస్యలతో అధికారులను బాధితులు ఆశ్రయించిన తరువాత సిబ్బంది నివేదికలు ఇవ్వడానికి చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు భ హిరంగ ఆరోపణలున్నాయి. ఇటీవలే కొంతమంది రైతులు తమ కుటుంబానికి చెందిన 10 ఎకరాల భూ వ్యవహారంలో పీటి రౌండప్ కోసం తహశీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. అక్కడే ఉన్న సిబ్బంది ఒకరు ఎకరా భూమికి లక్షన్నర ఇవ్వాలని చెప్పడంతో సదరు భూమి ఓ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడిదంటూ తెలపారు. దీంతో అయితే మీరే చూసి ఇవ్వండి ఎకరాకు లక్ష అంటూ డిస్కౌంట్ కూడా ప్రకటించడం వంటి విషయాలు సదరు నాయకుడు మీడియా దృష్టికి తీసుకువచ్చాడు. ఈ విషయం మీడియాకు తెలియడంతో సదరు సిబ్బంది కొంతమంది రాజకీయ నాయకులతో మీడియా ప్రతినిధులకు ఫోన్లు చేయించడం చూస్తుంటే వారి ఆగడాలు ఎలా ఉన్నాయో అర్ధం చేసుకోవచ్చు. మాకు పొలిటికల్ పవర్ ఉంది అంటూ నియోజకవర్గానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి పేరును రెవెన్యూ సిబ్బంది చెప్పడం విడ్డూరకరమైన విషయం. డాటా కరెక్షన్ అప్లికేషన్లు వచ్చాయంటే చాలు సిబ్బంది నివేదికలను అందించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, చేతులు తడిపితే కాని నివేదికలను పూర్తి చేయరనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన, జరుగుతున్న ఇలాంటి పలు సంఘటనలు చూసి మండల ప్రజలు ముక్కున వేలేసకుంటున్నారు. చిల్కమర్రి గ్రామంలో అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం తరువాత ఇటీవలే నూతనంగా ఫరూఖ్‌నగర్ తహశీల్దార్‌గా నాగయ్య బాధ్యతలు చేపట్టారు. అవినీతి ఆరరోపణల్లో కూరుకుపోయిన సిబ్బంది పనితీరు ఈ తహశీల్దార్ హయాంలోనైనా గాడిన పడుతుందా లేదా అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## సమస్యలుంటే నేరుగా కలవండి

**పెండింగ్ దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం : ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ నాగయ్య**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 29): ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులకు సమస్యలు ఉత్పన్నమయినపుడు నేరుగా కార్యాలయంలో తనను కలిసి తెలియజేయాలని ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ నాగయ్య తెలిపారు. శుక్రవారం మేజర్‌న్యూస్‌తో ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరూ కార్యాలయంలో పనుల కోసం మద్యవర్తులను ఆశ్రయించవద్దన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనను సంప్రదించి సమస్యలకు పరిష్కారం పొందాలన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో కార్యాలయ సిబ్బంది నిమగ్నమయ్యారన్నారు. త్వరిత గతిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నీ పరిశీలించి వాటిని పరిష్కరిస్తామన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలి

**– ప్రముఖ సంఘ సంస్కర్త పాపిశెట్టి రాము**




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 29) ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం మెండుగా ఉంటాయని ప్రముఖ సంఘసంస్కర్త పాపిశెట్టి రామ సూచించారు. శుక్రవారం ఆమనగల్లు లో ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదినం, జాతీయ స్పోర్ట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివేక విద్యా భారతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు స్పోర్ట్స్ డే విశేషాలు, ప్రాముఖ్యత గురించి వివరించారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నాయని అంది వచ్చిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్, పాఠశాల ప్రిన్సిపల్ మహమూద్, కరస్పాండెంట్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మల్లేష్, విజేందర్, కర్ణాకర్, హజ్ర, స్వప్న, అరుణ, షమీ, రత్నకుమారి, పీఈటీలు శంకర్, అంజు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మాది మాటల ప్రభుత్వం కాదు**

# చేతల ప్రభుత్వం



**మొదటిపేజీ తరువాయి...**

నందిగామ మండల కేంద్రంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గా గెలుపొందక ముందు ఆలయ నిర్వహకులకు ఇచ్చిన హామి మేరకు శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయాభివృద్ధికి ఇచ్చిన హామి మేరకు 15 లక్షల రూపాయల విరాళాన్ని విశ్వకర్మ సంఘం నాయకులు, ఆలయ నిర్వాహకులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి మాట్లాడుతూ పదవిలో లేనినాడే వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పాటునిస్తానని కమిడికి మాటిచ్చానని, ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖద్వారం, కాంపౌండ్ హాల్ , కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తనవంతుగా 15 లక్షల రూపాయలు విరాళంగా అందజేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హాయంలో అప్పటి స్పీకర్ గా ఉన్న మధుసూదనాచారి గుడి నిర్మాణానికి భారీ సహాయం చేస్తానని మాటిచ్చి ముఖం చాటేసాడని వీర్లపల్లి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సి.హులు, కాంగ్రెస్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, నాయకులు గుండాల వేణు,, సుమన్, విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## వి.బి.వి.కే సరస్వతీ విద్యాపీఠం వసతి గృహాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి



**మొదటిపేజీ తరువాయి...** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో విద్యా భారతి విజ్ఞాన కేంద్రం సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బాలుర వసతి గృహాన్ని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, ఆయన చేతుల మీదగా వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల కోసమే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశుమందిరాలు తమ దైన ముద్రలు వేసుకుంటున్నాయని, ఆయన అన్నారు. మిగతా అన్ని పాఠశాలలకు భిన్నమైన ప్రణాళికతో విద్యాబోధన సాగిస్తున్నారని కొనియాడారు. ప్రతి విద్యార్థులు భవిష్యత్తులో ఏ స్థాయిలో ఏ సంస్థలో పనిచేస్తున్న జాతీయ ఐక్యత, జాగృతి ప్రధాన లక్ష్యాలుగా తమ నడవక కొనసాగిస్తారని తెలిపారు. ఈ వసతి గృహం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన వసతి సదుపాయాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి సదుపాయాల ద్వారా విద్యార్థులు మరింత శ్రద్ధతో విద్యాభ్యాసం చేయగలుగుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బోక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, విద్యాపీఠం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగం సుధాకర్ రెడ్డి, విద్యాపీఠం నాదర్గుల్ అధ్యక్షులు రమేష్ గుప్తా, క్షేత్ర సేవ ప్రముఖులు విద్యాన్ రెడ్డి, చీప్ అడ్వైజర్ సుందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు, కొండ కళ్యాణ్ జాయింట్ సెక్రటరీ కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు సంఘపరివార్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లీగల్ రిసార్ట్ రీ ఓపెన్..?

- గత నెలలో విల్డర్‌నెస్ రీసార్ట్‌లో ఇద్దరు మహిళలు బలి
- కొన్ని రోజులుగా మూత పడిన అక్రమ రీసార్ట్
- ప్రభుత్వ ఆధికారుల కమిటీ ద్వారా రీసార్ట్‌పై విచారణ చేసినప్పటికి ఫలితం శూన్యం
- త్వరలో మళ్లీ ప్రారంభం కానున్న ది విల్డర్‌నెస్ రీసార్ట్..!
- ఇల్లీగల్ రీసార్ట్ చుట్టు బలమైన రాజకీయ కవచం..?



ది విల్డర్‌నెస్ రీసార్ట్ ప్రధాన గేట్

వికారాబాద్, మేజర్‌న్యూస్(ఆగస్టు 29): అది అక్రమ రీసార్ట్.. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మరీ రీసార్ట్‌ను నిర్మించారు. ఈ రీసార్ట్ నిర్మాణ దశ నుండే ఏదో ఒక సంఘటన జరుగుతూనే ఉంది. గత కొన్ని ఏళ్లుగా అక్రమంగా కొనసాగుతున్న రీసార్ట్‌ను తొలగించాలని స్థానికులు ఎంతో ప్రయత్నం చేశారు. గ్రామ స్థాయి అధికారి నుండి కలెక్టర్, రాష్ట్ర స్థాయి వరకు ఫిర్యాదులు చేశారు. అయినా కూడా దాన్ని తొలగించలేకపోయారు. అంతేకాకుండా గత నెలలో సర్పన్‌పల్లి ప్రాజెక్టులో రీసార్ట్ నిర్వహకులు అక్రమ బోటింగ్‌లో ఇద్దరు మహిళలు మృతి చెందారు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాఫిక్ కావడంతో అదికారులు రంగంలోకి దిగి రీసార్ట్‌ను క్లోజ్ చేయించారు. రీసార్ట్ క్లోజ్ కావడంతో ఇక తమ ప్రాజెక్టు చుట్టు స్వేచ్ఛగా తిరగవచ్చు అని స్థానికులు సంబురపడ్డారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇన్నాల్లు కొనసాగి ఇద్దరు మహిళల ప్రాణాలను బలి గొన్న రీసార్ట్‌ను త్వరలోనే అధికారులు తొలగిస్తారని స్థానికులు చర్చించుకున్నారు. కాని తాజాగా ఆ ఇల్లీగల్ రీసార్ట్ రీ ఓపెన్ కావడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఓన్‌లైన్ లో బుకింగ్స్ కూడా ప్రారంభం కావడం గమనార్హం. ఎలాంటి అనుమతి లేకుండా కొనసాగించడమే కాకుండా ఇల్లీగల్ బోటింగ్ నిర్వహించి ఇద్దరి మహిళల ప్రాణాలను బలి తీసుకున్నప్పటికి ఆ రీసార్ట్‌ను తిరిగి ఎలా ప్రారంభిస్తారని చుట్టుపక్కన గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అక్రమార్కులను ఉన్నత స్థాయి అధికారులు కూడా కదలించలేకపోతున్నారని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

**ఫలితం లేని విచారణ..!**

ద విల్డర్‌నెస్ రీసార్ట్‌లో బోటింగ్ చేస్తుండగా ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటనతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందిస్తూ రీసార్ట్‌కు సంబందించి పూర్తి సమాచారం కోసం గత నెలలో కమిటి వేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీలో ఆర్డిఓ, ఇరిగేషన్, రెవెన్యూ పోలీస్ అధికారులతో విచారణ చేయించారు. సంఘటన జరిగిన వారం రోజుల తరువాత ఈ కమిటి సభ్యులు స్వయంగా రీసార్ట్ వెళ్లి విచారణ చేశారు. విచారణ జరిపి దాదాపు నెల కావస్తున్న ఇప్పటికి వరకు అక్రమ రీసార్ట్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అంతేకాకుండా ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా సర్పన్‌పల్లి ప్రాజెక్టును సందర్శించి విల్డర్‌నెస్ రీసార్ట్ నిర్వహకుల అక్రమాలు బయటపెట్టారు.

వెంటనే అధికారులు స్పందిచి రీసార్ట్‌ను క్లోస్ చేయించాలని ఆదేశించారు. ఎంపి ఆదేశించినా.. అధికారులు విచారణ చేసి కలెక్టర్‌కు రిపోర్ట్ అందజేసినప్పటికి రీసార్ట్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండా రీసార్ట్‌ను రీ ఓపెన్ చేయడం విడ్డూరం. దీని బట్టి ఈ అక్రమ రీసార్ట్ వెనుకాల రాజకీయ కవచం ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోక తప్పదు..

## ధ్యాన్ చంద్ క్రీడ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి..



మొదటిపేజీ తరువాయి...
ముందుగా ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి జెండా ఊపి క్రీడలను ఆరంభించారు. కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి తాడుతో టగ్గాఫర్ క్రీడల్లో స్వయంగా జిల్లా కలెక్టర్ పాల్గొని ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపారు. తదనంతరం 100 మీటర్ల రన్నింగ్, క్యారమ్స్ చెస్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీల్లో ఉద్యోగులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డివైఎస్ఓ సత్తార్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిటిడబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డి డబ్ల్యూఓ కృష్ణవేణి, వ్యవసాయ అధికారి రాజారత్నం, ఆకార అధికారి నాగార్జున, ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, డి బిసిడబ్ల్యూఓ మాధవ రెడ్డి, హౌసింగ్ ఇంచార్జ్ పీడి మొక్రం బాబా, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నైమత్ అలీ తో పాటు టీజీవో, టీఎన్జీవో, నాలుగో తరగతి ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనం సురక్షితంగా,శాంతియుతంగా జరగాలి


వినాయక నిమజ్జనంపై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్..

మొదటిపేజీ తరువాయి... ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ – ఆర్ & బి అధికారులు నిర్మిస్తున్న రోడ్డును పరిశీలించి, వినాయక విగ్రహాల వాహన రాకపోకలకు అనువుగా రోడ్డు నిర్మించాలని సూచించారు.

చెరువులో నీటి మట్టం పెరిగిన దృష్ట్యా భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, బ్యారికేడింగ్ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెరువు వద్ద రెండు పాయింట్లలో క్రేన్లు, తగిన లైటింగ్, శానిటేషన్, త్రాగునీరు, వైద్య సదుపాయాలు, టాయిలెట్లు అన్నీ సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

ఈసారి గతంలోకన్నా ఎక్కువ విగ్రహాలు నిమజ్జనం కావచ్చని అంచనా వేసి, అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. పోలీసులు, ట్రాఫిక్ విభాగం, మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖ సిబ్బంది తమ కేటాయించిన విధుల్లో సమర్థవంతంగా పాల్గొంటున్నారని అన్నారు.

"భక్తులు వినాయక నిమజ్జనాన్ని నిరాటంకంగా, ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు విధుల్లో ఉంటారు" అని కలెక్టర్ స్పష్టం చేశారు.

చెరువు పరిసరాల్లో చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. భక్తులు అధికారులు సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి. ట్రాఫిక్ నియమాలు, భద్రతా చర్యలకు సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ పర్యటనలో కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి,ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,భాగ్య నగర్ ఉత్సవ కమిటీ అసెంబ్లీ కన్వీనర్ సునేముంతల రవీందర్ గౌడ్, శామీర్‌పేట్ ఎంఆర్ఓ యాదగిరి రెడ్డి, ఆర్ & బి అధికారి శ్రీనివాస్ మూర్తి, శామీర్‌పేట్ సీఐ శ్రీనాథ్, ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్య మంత్రి సొంత జిల్లాలో

## అన్నదాతలకు యూరియా లేదు



మొదటిపేజీ తరువాయి...
లైన్లో వేచి ఉన్న రైతులు ముఖ్యంగా మహిళలతో మాట్లాడి యూరియా కోసం వారు పడుతున్న అవస్థలు కనుక్కున్నారు.రాష్ట్రంలో, వికారాబాద్ జిల్లా లోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి ఉంది.మహిళలు వృద్ధులు తిండి తిప్పలు లేక లైన్లో వేచి ఉండి స్పృహ తప్పి పడిపోయే పరిస్థితి ఈ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది.ఆనాటి రోజులు తెస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాటలకు సంబర పడ్డ ప్రజలు ఇలాంటి దౌర్భాగ్య రోజులు తీసుకొస్తాడని ఊహించలేరు.ఎన్నికల్లో గెలిచాక ప్రజలను గాలికి వదిలేసిన ముఖ్య మంత్రి స్పీకర్ యూరియా కోసం రైతులు ఎన్ని విన్నపాలు చేసిన,బీఆర్ఎస్ పార్టీ ఎన్ని ధర్నాలు రాస్తారోకలు నిర్వహించిన.. సీఎం కనీసం రైతుల పక్షాన ఆలోచించే ప్రయత్నం కూడా చేయడంలేదన్నారు.

స్పీకర్ గారు మీకు ఓట్లు వేసి గెలిపించిన వికారాబాద్ ప్రజల గురించి, ముఖ్యంగా రైతుల కష్టాల గురించి ఆలోచించండి, వికారాబాద్‌లో యూరియా కోసం తిప్పలు పడుతున్న రైతులను కలవండి. మీకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మీరు హైదరాబాద్ లో ఉండడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్, యువజన విభాగం మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షుడు సీత గారు లచ్చయ్య, టౌన్ ప్రెసిడెంట్ యాత్ర గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.



## తిరిగి బిజెపి గూటికి చేరిన సాయి కృష్ణ...

- జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన సాయి కృష్ణ



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):** స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి క్రియాశీల రాజకీయాల్లోకి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, వికారాబాద్ అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ, సీనియర్ న్యాయవాది,మాజీ స్టేట్ ఎస్సీ మోర్చా ఇంటలెక్చువల్ కన్వీనర్, మాజీ జిల్లా లీగల్ సేల్ కన్వీనర్ అయినటువంటి రాయపల్లి సాయి కృష్ణ శుక్రవారం భారతీయ జనతా పార్టీ (బిజెపి) లోకి తిరిగి చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్యాట శంకర్, యాదగిరి, జిల్లా జనరల్ సెక్రటరీ మాధవి, పాల్గొన్నారు. వీరి రాక వల్ల జిల్లాలోని పలు నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. వీరి వలన వికారాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో పార్టీకి మరింత బలం చేకూరుతుందని పలువురు ఆశాభావం వ్యక్తంపరిచారు.

# నిర్దవెల్లి పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణానికి భూమిపూజ



## – ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి స్వంత నిధులతో పనులకు శ్రీకారం

కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 29): కేశంపేట మండలం నిర్దవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా టాయిలెట్స్ నిర్మాణానికి మాజీ వైస్ ఎంపిపి పల్లాటి సురేందర్, బీఆర్ఎస్ నాయకులు తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డిలు భూమి పూజ నిర్వహించారు. ఇటీవల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి గ్రామస్థుల సమక్షంలో విద్యార్థులు టాయిలెట్స్ లేక ఎదురవుతున్న ఇబ్బందులను విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ తన స్వంత నిధులతో విద్యార్థులకు టాయిలెట్స్ నిర్మిస్తానని హామి ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయలు ఎమ్మెల్సీ అందజేయడంతో విద్యార్థినిలు, విద్యార్థులకు వేర్వేరుగా టాయిలెట్స్, మరుగుదొడ్లు నిర్మాణానికి నాయకులు శ్రీకారం చుట్టారు. పనులు ప్రారంభించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బద్మ వెంకటయ్య, యారం శేఖర్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, పల్లాటి కృష్ణయ్య, ఉమాపతి, యాదయ్య, వెంకట్, నాగరాజు, జగన్‌రెడ్డి, యాదయ్యగౌడ్, అనిత, నిరంజన్, ఫైజాన్‌ఖాన్, సత్యనారాయణ, శ్రీనివాస్, పద్మాజీ, విక్యానాయక్, రమేష్‌నాయక్, చందునాయక్, అంజనేయులు, బద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు సాంస్కృతిక సంప్రదాయాలు

## శ్రీ హర్ష టెక్నో స్కూల్‌లో అన్నదాన కార్యక్రమం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):చదువుతోపాటు మన సంస్కృతిక, సాంప్రదాయాలు, పండుగల విశిష్టతలను విద్యార్థులు తెలుసుకోవాలని శ్రీ హర్ష టెక్నో స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్ అన్నారు.వినాయక నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ హర్ష టెక్నో స్కూల్ ఆవరణలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో ప్రతిష్టించిన గణనాధునికి శుక్రవారం ఉదయం పూజలు నిర్వహించి, మధ్యాహ్నం విద్యార్థులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్, కర్రీస్పాండెంట్ ఉస్కెమూరి శిరీష బాలకృష్ణ పాల్గొని స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయా విలువలను తెలియజేస్తూ, వినాయక నవరాత్రుల పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి, కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, శ్రీధర్ గౌడ్, స్కూల్ ప్రిన్సిపల్ వి స్వప్న, డీన్ కృష్ణారెడ్డి, ఆదిత్య టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ జయప్రకాష్, పి సూర్యనారాయణ, అనిత, రామకృష్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రం వివక్ష వల్లే యూరియా కొరత



## జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ పాండురంగా రెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 29): కేంద్ర ప్రభుత్వ వివక్ష వల్లే తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కాపాటి పాండురంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఎర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ,ఉండెల బాబురావు,సభావత్ గణేష్ నాయక్,ఏకుల మహేందర్ కురుమలతో మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ అసమర్థతో యూరియా దిగుమతి కాలేదని రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోరంగా వైఫ్యలం చెందిందని, దీనిని అవకాశంగా తీసుకుని బీఆర్ఎస్ నాయకులు కేంద్ర అసమర్థతను ప్రశ్నించకుండా రైతులను రెచ్చగొట్టేలా బిజేపితో కుమ్మక్కై అవగాహన లేకుండా కాంగ్రెస్ ను నిందించడం ప్రజలను రెచ్చగొట్టడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లిందని వారు అన్నారు. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రజా ప్రభుత్వం ద్వారా పంపిణీ జరిగిందని, ఆగస్టు వరకు కేంద్రం రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారన్నారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగిందని ఆర్ ఎఫ్ సి రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదని తెలిపారు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడిందని పేర్కొన్నారు. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా చాల రాష్ట్రాలలో యూరియా కొరత ఉందని, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు కలసి బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి నెల నుంచి ప్రతి నెలా కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాతో ఈ విషయంపై చర్చించారని, రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు కూడా ఈ సమస్యను లేవ నెత్తుతూనే ఉన్నారని పార్లమెంట్ లో కూడా అం దోళన కూడా చేసారన్న విషయం తెలంగాణాతో పాటు దేశ ప్రజలకు తెలిసునని వివరించారు. రైతులను రెచ్చగొట్టి రాజకీయంగా వునికుని కాపా డుకుందామనే చిల్లర ప్రయత్నాలు మాను కోవాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. గతంలో రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామన్న హామి ఏమైందని, గతంలో రైతులు సబితా ఇంద్రారెడ్డిని అడ్డుకుని గొరావ్ చేసిన సంఘటనలను, ఖమ్మం రైతులకు బేడీలు వేసి స్టేషనలో పెట్టి, రోజుల కొద్ది పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయించిన రోజులు ఎమ్మెల్యే మరిచినట్టున్నారని పాండురంగా రెడ్డి అన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్...



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 29): ప్రతి ఒక్కరు తమకు తొచినంతగా విద్యార్థులకు సాయం చేయాలని రవికాంత్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ విలేజ్ ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ సినియర్ నాయకులు కుంబ గళ్ల రవికాంత్ ఆద్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం...



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 29): వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక ప్రతిమలను నిమజ్జనానికి మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ చెరువు వద్ద పనులను మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ , కమిషనర్ ప్రదీప్‌కుమర్ ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను కొరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజీ కో అప్షన్ సభ్యులు అహ్మద్ షాఖాన్, డి.ఈ.శివసాయి, డి.ఈ. సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 29): ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో ఆగస్టు 29న ప్రఖ్యాత క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను సందర్భంగా శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రీడల ప్రాధాన్యతను తెలుసుకొని, క్రీడలు విద్యార్థుల మానసిక శారీరక వికాసానికి ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు గెలుపు ఓటమి మధ్య తారతమ్యాన్ని అర్థం చేసుకుంటారని, విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులందరూ క్రీడల్లో పాల్గొనడానికి ప్రోత్సహిస్తూ తగిన అవకాశాలు కళాశాలలో కల్పిస్తూ విద్యార్థులను అధ్యాపకులు ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చందన, క్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూకీ, క్రీడా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జాహెద,ఏసిఓ శ్రీదేవి, డాక్టర్ నరేందర్‌రెడ్డి,డాక్టర్ శ్రీహరి రెడ్డి,డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ గోపాల్, డాక్టర్ చెన్నోజి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగి సంపాదించుకోవాల్సింది
# పేరు, మంచితనం : కలెక్టర్ మను చౌదరి

● పదవీ విరమణ రోజున కూడా బాలికల కోసం సైకిళ్ల ఫైల్ ఆమోదింపజేసిన యువజన క్రీడల అధికారి జి.వి. గోపాల్‌రావు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 29):**
"మన విధి నిర్వహణలో మనం చేయగలిగినంత మంచి, సహాయం ప్రజలకు చేయాలి. అదే నిజమైన ఉద్యోగి ధర్మం" అని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. పదవీ విరమణ రోజున కూడా జిల్లా యువజన క్రీడల అధికారి జీ.వి. గోపాల్‌రావు బాలికల కోసం సైకిళ్లను ఇవ్వాలని ఫైల్ పెట్టి అనుమతి పొందడం గొప్ప విషయం అని ప్రశంసించారు.
శుక్రవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడల అధికారి జీ.వి.గోపాల్‌రావు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి గోపాల్‌రావును శాలువా కప్పి, పూల బొకేతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గోపాల్‌రావు 35 సంవత్సరాల సుదీర్ఘ సేవలను విజయవంతంగా ముగించి, మిగిలిన ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి వరకు దాదాపు 14 జిల్లాల్లో సేవలందించారని గుర్తుచేశారు.
"ప్రతి ఉద్యోగి తన సర్వీసులో ప్రతి ఒక్కరితో గౌరవంగా మెలిగి, వారి సమస్యల పరిష్కారంలో సహాయం చేయాలి. వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు మనకు సంపాదించుకున్నది పదవి కాదు, పేరు - మంచితనం మాత్రమే కనిపించాలి" అని కలెక్టర్ అన్నారు.పదవీ విరమణ అనంతరం గోపాల్‌రావు తన కుటుంబానికి, వ్యక్తిగతంగా సమయం కేటాయించి ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ముందుగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జేఎల్బీ హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, జిల్లా మైనారిటీ అధికారి కాంతమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సీ. ఉమాగౌరి, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీ రాణి, సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, అధికారి శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ ఈఓ రాంమోహన్, ఎల్డిఎం శివప్రసాద్ తదితర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## రాబోయే స్థానిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు
# రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలి....

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):** రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.శుక్రవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వత తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 వరకు సరిచేసుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 30న ఆయా మండలాల్లో ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని అన్నారు. దీని ఆధారంగా ఈ నెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈ నెల 2న గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.జిల్లాలోని 594 గ్రామ పంచాయతీలలో 5058 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 6,98,478 ఓటర్లు నమోదు అయ్యారని, ఇందులో 343672 మంది పురుషులు, 354790 మంది మహిళలు, 16 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీపీఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి లాల్యా నాయక్

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):**
కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యా నాయక్ ప్రాథమిక పాఠశాల కిష్టాపూర్ స్కూల్ ను సందర్శించి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు పాఠశాల ఎంరోల్మెంట్, ఎఫ్ ఆర్ యస్ టీచర్ స్టూడెంట్ ఆన్లైన్ ఎంట్రీ 100% చెయ్యాలి ఎఫ్ ఎల్ ఎన్ - బేస్ లైన్,జీపీ, ఇపి, ఎఫ్‌పి పూర్తి చెయ్యాలి,టెస్ట్ బుక్,నోట్ బుక్,వర్క్ బుక్, యూనిఫామ్ ఆన్లైన్ చేయడం, ఎఫ్ ఏ 1పరీక్ష పూర్తి చేసి ఆన్లైన్ చెయ్యాలి, విద్యార్థులకు అన్ని సబ్జెక్ట్ లో అన్ని సామర్థ్యాలు వచ్చే విదంగా చూడాలి, యూ డైస్' లో స్టూడెంట్స్ - టీచర్స్ మాడ్యూల్ స్కూల్ ప్రొఫైల్ పూర్తిచేయడం, యం డి యం మెస్సేజ్ రోజు వారిగా పంపాలి ,యం డి యం మెనూ ఫాల్లో చేయడం ,సి గ్రేడ్ విద్యార్థులను గుర్తించాలి, ప్రశాస్త్ అప్ పూర్తి చేయడం టి ఎల్ యం తో విద్య బోధన చెయ్యాలి,డ్రాప్ బాక్స్ క్లియర్ చెయ్యాలి,తదితర అంశాలు గురించి సూచించారు తర్వాత జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత కిష్టాపూర్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు బాల సభ నిర్వహించి పలు సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలోలో కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంతయ్య కిష్టాపూర్ కాంప్లెక్స్ సి ఆర్ పి రెడ్యానాయక్ ఉపాధ్యాయులు,చైతన్య, రాజ్ కుమార్ రాధిక టీచర్, బాల కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



# వరద కాల్వ కబ్జా...
## - రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 29): ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం ఎక్స్‌రోడ్ నుండి బండమాదారం క్వార్టర్స్ వరకు ప్రధాన రహదారిపై సుమారు ఒక కిలోమీటర్ మేర వర్షపు నీరు ప్రవహిస్తూ వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
దాతర చెరువు నుండి వచ్చే వరద కాల్వను కొందరు రైతులు పంట పొలాలుగా మార్చుకోవడంతో చెరువు నీరు సహజ కాల్వలో ప్రవహించకుండా రహదారిపైకి చేరుతుంది. ఫలితంగా ఈ రహదారి గుండా వెళ్ళే ప్రజలు ప్రతిరోజూ కష్టాలు ఎదుర్కొంటున్నారు.
ప్రజలు ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, వార్డు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. లక్షల రూపాయలు వెచ్చించి వేసిన రహదారి కనీసం ఆరు నెలలు కూడా గడవకముందే గుంతలమయమై ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
తక్షణమే ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి వరద కాల్వను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డుపై వర్షపు నీరు రాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## నవీన ఆదర్శలో తెలుగు భాషా,
# జాతీయ క్రీడా దినోత్సవం



తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 29): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు గిడుగు రామమూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు అన్నారు. తెలుగు భాష అమ్మ లాంటిందని, అలాంటి భాషను మరువకూడదన్నారు. తెలుగు భాష, సాహిత్య సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. భాషను కాపాడుకోవడం ద్వారా సాంస్కృతిక వైవిధ్యంతో పాటు జీవ వైవిధ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు అన్నారు. తెలుగు భాష పితామహుడు గిడుగు రామమూర్తి, హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష, కవుల గురించి వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అర్థిక సహాయం

● మాజీ సొసైటీ చైర్మన్ డి.ప్రభాకర్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 29): దోమ మండల పరిధిలో ని గుముడల్ గ్రామంలో గొల్ల మల్లేష్ అనరోగ్యంతో మృతి చెందడం తో మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సబ్యులను ఓదార్చి అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేలు అర్థిక సహాయము అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాలగొన్నారు.

# యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం

## మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాట గీత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 29) : తెలంగాణలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని ఆమనగల్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాట గీత నరసింహ అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యూరియా కొరత పై తెలంగాణ రైతాంగం నిజాలను, వాస్తవాలను గమనిస్తోంది, రాష్ట్రాలకు సరిపడా యూరియా సరఫరా చేయలేని కేంద్ర ప్రభుత్వం, తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. దేశ అవసరాలకు సరిపడా ఉత్పత్తి, దిగుమతులు లేకపోవడంతోనే యూరియా కొరత నెలకొంది, కేంద్ర ప్రభుత్వం తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చేలా మాట్లాడటం సరికాదని , రైతుల యూరియా కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం మరిచి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసే ప్రయత్నం చేస్తుందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ ఖరీఫ్ సీజన్ కు తెలంగాణ రాష్ట్రానికి సరఫరా చేయాల్సిన యూరియా 9.8 లక్షల మెట్రిక్ టన్నులు కాగా ఈ ఆగస్టు నెలాకరుకు 8.3 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి వుంది. కానీ ఇప్పటివరకు కేవలం 5.72 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరక్టర్లు వస్పుల శ్రీశైలం, తాళ్ళ రవీందర్, నాయకులు జగన్, కృష్ణ, మాజీ ఎంపీపీ దావ దనంజయ్య, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, ఎంగాలి ప్రసాద్ , యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుడ్డు కృష్ణ, కార్యదర్శి పరీద్, కాలే మల్లయ్య, అలీం, శ్రీను నాయక్, మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రో కబడ్డీ టెక్నికల్ ఆఫీసియల్‌గా శ్వేతారెడ్డి ఎంపిక





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 29) : సెప్టెంబర్ 12నుంచి 27వరకు జరిగే ప్రో కబడ్డీ సీజన్-12కు చేవెళ్ల మండలం చన్‌వెల్లి గ్రామానికి చెందిన శ్వేతారెడ్డి ఎంపికయ్యారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని డాన్ బాస్కో పాఠశాలలో శ్వేతాసత్య శివారెడ్డి వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో ఏకేఎఫ్ఐ నిర్వహించిన శిక్షణ శిబిరంలో తెలంగాణ తరపున పాల్గొని అర్హత సాధించారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రో కబడ్డీ లీగ్ పోటీల కోసం టెక్నికల్ ఆఫీషియల్‌గా ఎంపికైన 44మందిలో శ్వేతారెడ్డి ఒకరుగా నిలిచారు. తనను ప్రోత్సహించిన ద్రోణచార్య అవార్డు గ్రహీత ప్రసాద్‌రావు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రిటైర్డ్ హెడ్ కోచ్ నటరాజన్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు క్యాసాని వీరేశ్, ప్రధాన కార్యదర్శి ఎం.మహేందర్‌రెడ్డి, రిఫరీ బోర్డు ఛైర్మెన్ పి.సత్యనారాయణ, కన్వీనర్ అనిల్‌కుమార్, డాన్ బాస్కో స్కూల్ యాజమాన్యం తదితరులకు శ్వేతారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన తహశీల్దార్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 29): మండలంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు టి యాధిష్ ఆధ్వర్యంలో నూతన తహశీల్దార్ చిన్నఅప్పలనాయుడున్ని సన్మానించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి అయిళ్ల యాదయ్యగౌడ్, నర్సింహ్మా, కర్ణాకర్,శేఖర్, మల్లేష్,పాండు,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఆశీస్సులు... అందరిపై ఉండాలి : టి కె ఆరు

## ★ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 29):తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణనాధుని ఆశీస్సులు...పూజా సేవలో పాల్గొనడం ఆనందంగా ఉందని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో విఘ్నేశ్వరుని పూజలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ ఆ విఘ్నేశ్వరుడి సేవలో పాల్గొనడం మనస్సుకు చాలా ఆనందంగా ఉందని, ఆ గణనాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలిని, మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ఉంటూ అందరిలో నేనుండాలి అని కోరుకున్నారు. యావత్ ప్రజలందరూ సుఖశాంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నారు. తీగల కృష్ణారెడ్డి తో పాటు గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, లక్ష్మారెడ్డి ప్రభాకర్ రెడ్డి అత్తాపురం శ్రీనివాసరెడ్డి, తిమ్మిని గిరీష్ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు కలిసి బాలాపూర్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించి గణనాథుని లడ్డు ప్రసాదం అందజేశారు.

# ఘనంగా భగవాన్ బలరాముడి జయంతి



కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు29): కొందుర్గు మండల కేంద్రంలో శుక్రవారం భగవాన్ బలరాముడి జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరాముడి చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ బలరాముడి చరిత్రను పలువురు వివరించారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు చంద్రమౌళి, కార్యదర్శి రాయికంటి రామస్వామి, మాజీ సర్పంచ్ బండమీది పెంటయ్య,బి జోసఫ్, సి వెంకటయ్య, బి రాజు, ఏ శేఖర్, మల్లేష్, బాలయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణపయ్యను దర్శించుకున్న మీర్‌పేట్ కమిషనర్ నాగమణి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 29): పార్వతీనందనుడైన, ఆదిపూజ్యుడైన విఘ్నా వార్తకు అభివందనంటూ బాలాపూర్ భారీ గణనాథుని మీర్ పేట్ అధికారులతో పాటు కమిషనర్ ఏ. నాగమణి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన బాలపూర్ గణనాథని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ ఏ. నాగమణి, అసిస్టెంట్ కమిషనర్ సంరెడ్డి నాగేందర్ రెడ్డి, ఆంజనేయులు పలువురు అధికారులతో భారీ గణనాథని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి కమిటీ సభ్యులతో కలిసి విచ్చేసిన అతిథులను శాలువాతో సత్కరించి గణనాథుని లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఆడాలి

## -చేవెళ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 29) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఆడాలని చేవెళ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో అంతర్జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్‌ను ప్రతి క్రీడాకారుడు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. భారతదేశానికి ఒలంపిక్స్‌లో తొలి బంగారు పతకం తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఒలంపిక్స్‌లో హాకీ క్రీడాల్లో వరుసగా 3సార్లు పతాకాలు రావడానికి ముఖ్యభూమిక పోషించారన్నారు. అందుకే ఆయన జయంతిని భారతదేశంలో క్రీడా దినోత్సవంగా జరుపుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూ.... విద్యార్థులు ప్రతిరోజు గంట పాటు ఆటలు ఆడాలని సూచించారు. శారీరక దృఢత్వానికి క్రీడాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం వాలీబాల్, ఖోఖో, ఇన్‌డోర్ గేమ్స్ పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## - ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపినాథ్



కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు29): విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కొందుర్గు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుజి గోపినాథ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్, గిడుగు రాంమూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీ, వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు జి గోపినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడల్లో ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో రాణించాలని కోరారు. ఎన్ని భాషలు నేర్చుకున్నా, మాతృ భాష ను మరువ వద్దని, గిడుగు రాంమూర్తి తెలుగు వ్యవహారిక భాషాగా రూపొందడానికి చేసిన కృషిని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కె బాలాజీ, హిమబిందు, శశికళ, వీరేశం, నాజర్‌అలీ, మంజుల, రజనీ, శ్రీదేవి, పావణి, రామకృష్ణారావు, జంగయ్య, సుధాకర్, దోరబాబు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డవనాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు



శంషాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 29) : శంషాబాద్ మండల పరిధిలోని చిన్నగోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు డవనాకర్ గౌడ్ అలియాస్ రవి జన్మదిన వేడుకలు శంషాబాద్ లో ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కేక్ కోసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నానో యూరియా వినియోగంతో అధిక దిగుబడిని పొందవచ్చు...

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 29): నానో యూరియా వినియోగంతో అధిక దిగుబడిని పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. నానో యూరియాను నేరుగా మొక్కలు, ఆకులపై పిచికారి చేయవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటికీ జిల్లాలో నానో యూరియా జిల్లాలో 5431 అందుబాటులో లీటర్లు అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. ఎకరాకు అర లీటర్ (లీటర్ నీటికి నాలుగు మిల్లీలీటర్ల నానో యూరియా) చొప్పున మిశ్రమం చేసి పంటల్లో పిచికారి చేయాలని కలెక్టర్ తెలిపారు. నానో యూరియాను ఉపయోగించడం ద్వారా రైతులు సాంప్రదాయ యూరియా ఏరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నానో యూరియా మొక్కలకు నత్రజని పోషకాలను నేరుగా అందిస్తుందని, ఆరోగ్యకరమైన పెరుగుదల, అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని ఇది అధిక పంట దిగుబడికి దారితీస్తుందని ఆయన అన్నారు. నానో యూరియాలోని నానో- పరిమాణ కణాలు మొక్కలు పోషకాలను సమర్థవంతంగా గ్రహించేలా చేస్తాయని అలాగే వ్యర్థాలను తగ్గిస్తూ ప్రయోజనాలు పెంచుతాయని ఆయన తెలిపారు. నానో యూరియా వల్ల విలువైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని అదేవిధంగా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుందని కలెక్టర్ తెలిపారు. గుళికల ఎరువులు వినియోగాన్ని తగ్గించడం ద్వారా రైతులకు ఖర్చు కూడా ఆదా అవుతుందని ఆయన అన్నారు. నానో యూరియా అనేది మొక్కలకు నత్రజని పోషకాలు అందించే ద్రవ పదార్థ ఎరువులని, ఇది ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అభివృద్ధి చేసిన విప్లవాత్మక ఉత్పత్తి అని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# రైతులకు యూరియాను వెంటనే సరఫరా చేయాలి...

- యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు....
- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి....
- బీజాపూర్ - హైదరాబాద్ హైవే పై రైతులతో కలిసి ధర్నా.....



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.



**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 29)** యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే యూరియాను సరఫరా చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజాపూర్ హైదరాబాద్ హైవే రోడ్డు పై రైతులతో కలిసి శుక్రవారం ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ... రైతులు యూరియా కోసం ఎంత ఆందోళన చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైం దన్నారు. రెండు ఎకరాలు, ఐదు ఎకరాలు, పది ఎకరాలు ఉన్న రైతులకు కూడా కేవలం రెండు బస్తాలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. రైతులను ప్రభుత్వం నిండా ముంచిందని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు యూరియాను సరఫరా చేయాలని లేని పక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరవింద రావు, పిఏ సిఎస్ వైస్ చైర్మన్ శివన్నోళ్ల భాస్కర్, నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):** రెవెన్యూ సదస్సులు, భూభారతి సదస్సుల ద్వారా అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా సత్వరమే సర్టిఫికెట్లు జారీ చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఘట్‌కేసర్ మండలంలో పర్యటించి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కులం, స్థానికత, ఆదాయం తదితర సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత సమయానికి జారీ చేయాలని తహసీల్దార్లకు సూచించారు. సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిపాలనా ఫైళ్ళను పెండింగ్‌లో ఉంచకూడదని ఆదేశించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించి అర్హులను గుర్తించి ధృవీకరణలు జారీ చేయాలని ఆయన సూచించారు. ఘట్కేసర్ మండల పరిధిలో పరిష్కారం కాని దరఖాస్తులను వెంటనే ప్రభుత్వానికి విన్నవించి నిబంధనల మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే రెవెన్యూ రికార్డులు, పరిపాలనా రిజిస్టర్లు క్రమబద్ధంగా ఉన్నాయా లేదా అనేది పరిశీలించారు.

**నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన**

తరువాత అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్‌తో కలిసి ఏదులాబాదు చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. చెరువులో నిమజ్జనం సజావుగా, భద్రతా చర్యలతో జరిగేలా సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహసీల్దార్ రజని, డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, సర్వేయర్ రూపా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు29):**
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రధానోపాధ్యాయుడు ఉత్తర వెంకటేష్ పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా కుల్కచర్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన వెంకటేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బసవరాజ్, గౌరవ అధ్యక్షులు నర్సింలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు హిందూ ఉత్సవ సమితికి మూడు లక్షలపైగా విరాళం ఇచ్చినమహేందర్ రెడ్డి

- ప్రతి ఏటా మాదిరిగానే విరాళం ఇచ్చిన పట్నం
- పట్నం తనయుడు రినీష్ రెడ్డి చేతుల మీదిగా అందజేత



తాండూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):
వినాయక చవితి వేడుకల సందర్భం గా ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి తాండూరు హిందూ ఉత్సవ సమితికి మూడు లక్షలపదకొండు వేల నూట పదహారు రూపాయలు అంద జేశారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా ఆయన విరాళాలు ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం నాడు తాండూరు పట్టణంలోని ఆయన నివాసంలో పట్నం తనయుడు రినీష్ రెడ్డి చేతుల మీదిగా ఉత్సవ సమితి ప్రతినిధులకు అందజేశారు. కొన్నేళ్ల నుండి మహేందర్ రెడ్డి క్రమం తప్పకుండ తాండూరు హిందూ కేంద్ర ఉత్సవ సమితి విరాళాలు ఇస్తున్నారు. ఈ సరి కూడా వారి అడిగిన వెంటనే కుమారుడు రినీష్ రెడ్డి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు ధన్యవాదములు చెప్పారు. ఈ కార్యక్రమం లో హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి నర్సిములు, ఆ సమితి ప్రతినిధులు, నేతలు రఘు, గడ్డిల రవి ,అశోక్ ముదిరాజ్. తదితరులు పాల్గొన్నారు.

## పాంబండ ఆలయ హుండీ లెక్కింపు



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు29):**
కుల్కచర్ల మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీని శుక్రవారం లెక్కించారు. శ్రావణమాస జాతర హుండీని లెక్కించగా రూ. 2లక్షల, 67వేల 710 ఆదాయం వచ్చినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ఈవో బాల నర్సయ్య, పర్యవేక్షకులు శాంత కుమార్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు. వచ్చిన ఆదాయాన్ని బ్యాంకులో జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాండు శర్మ, దశరథం, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతోనే బీసీ బిడ్డ స్వాతి హత్య



- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- కామారెడ్డిగూడలో హత్యకు గురైన స్వాతి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 29) :** కుటుంబం అంత కలిసి పక్కా ప్రణాళికతోనే స్వాతిని అతి దారుణంగా హత్య చేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ మండలం కామారెడ్డిగూడ గ్రామంలో స్వాతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. మేడిపల్లిలో మహేందర్ రెడ్డి ప్రేమించి పెళ్లి చేసుకున్న బీసీ బిడ్డ స్వాతిని అతి దారుణంగా హత్య చేయడం దారుణమన్నారు. హత్య జరిగిన రోజు ముందుగానే గ్రామం నుంచి మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు వెళ్లారని తెలుస్తోందన్నారు.

మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి హంతకుడు మహేందర్ రెడ్డి ఒక్కడినే అదుపులోకి తీసుకుని కుటుంబ సభ్యులను కాపాడడం జరిగిందని ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్య కేసును తప్పుదోవ పట్టించే విధంగా రెడ్డి పోలీసులు చూస్తున్నారని మండి పడ్డారు. అతి దారుణంగా చంపితే ఎన్ కౌంటర్ చేయాల్సింది పోయి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వాడు కావడంతో క్షేమంగా జైలుకు పంపిస్తున్నారన్నారు. వెంటనే మహేందర్ రెడ్డి కుటుంబాన్ని అరెస్ట్ చేయాలని పోలీసులను బాధ్యులను చేయాలని పేర్కొన్నారు.

నమ్మించి మోసం చేసిన నేను తన భర్తతోనే ఉంటానని స్వాతి తెలిపిన దారుణంగా హత్య చేశాడంటే పరిస్థితి అర్థం చేసుకోవాల న్నారు. రాష్ట్రంలో బీసీ బిడ్డపై ఇలా జరుగుతుంటే ఇదేనా రెడ్డి పాలన అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఒక బీసీ బిడ్డ అతిదారుణంగా హత్యకు గురతై ఒక మంత్రిని కూడా పంపలేదని జరిగిన విషయాన్ని తెలుసుకోలేదన్నారు. ఖచ్చితంగా బీసీ సమాజం స్వాతి కుటుంబానికి అండగా ఉంటుందని, అధికారులపై చర్యల కోసం అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్లేందుకు సిద్ధమని, శాసన మండలిలో సైతం ఈ అంశంపై మాట్లాడడం జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## – చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 29) :** ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి ,షాబాద్ మండలాలకు చెందిన 66మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ. 28లక్షల89వేల 500, చేవెళ్ల మండలానికి చెందిన 11మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులు రూ. 11లక్షల1276లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరంలాంటిదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలకు అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రతి లబ్దిదారుడు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, ముడిమ్యాల సొసైటీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు,చేవెళ్ల మార్కెట్‌కమిటీ డైరెక్టర్ జనార్దన్, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, నాయకులు దర్శన్ తదితరులు ఉన్నారు.



# బాల్య వివాహలు చేపట్టిన, సహకిరంచిన పోలీస్ కేసులు

## – పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్



పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండాలో నిర్వహించిన జిల్లా పోలీస్ కళాబృదం, అవగాహణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ వేణుకుమార్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 29):** బాల్య వివాహలు చేపట్టిన, వారికి సహకరించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమేదు చేయడం జరుగుతుందని పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ అన్నారు. గురువారం రాత్రి పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండాలో వికారాబాద్ జిల్లా ఏస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ కళాబృదం అధ్వర్యంలో అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానిక పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ పాల్గోని మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు , డ్రగ్, గంజాయి, కోకాయిన్,నిషేదితం.

రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు సెల్ఫోన్ డ్రైవింగ్‌లపై అవగాహణ కల్పించారు. మైనర్ బాలురకు ద్వీ చక్ర వహనాలు ఇస్తే తండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బ్యాంక్ ఆన్‌లైన్ మోసాలకు ఎవరు గురి కావద్దని తెలియచేశారు. గ్రామాలల్లో బాల్య వివహాలు ఎవరు చేయవద్దని, చేసిన, వారికి సహకరించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైన చేపడితే వెంటనే పిర్యాదు చేయాలని, చెప్పిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

మహిళలపై జరుగుతున్న నేరాల గురించి వివరించారు. 100 డైల్, సీటీం, 181గురించి తెలియచేశారు. వర్షాకాలంలో కరెంటు స్థంబాలు ట్రాన్స్ ఫార్మర్‌లను ముట్ట రాదన్నారు. కాలువలు, వాగులు దాటేటప్పుడు తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. అంతేగాకుండా పలు ఆంశాలపై ఎస్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పోలీస్ కళాబృందం ఆశోక్‌తో పాటు, గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రజారోగ్యం కోసమే ఓపెన్ జిమ్స్ ఏర్పాటు....

- మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్....
- బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్
- బోడుప్పల్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం



**మేడిపల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 29 ):** ప్రజారోగ్యం కోసమే ఓపెన్ జిమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో మహితా ఎన్‌జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను పలు చోట్ల లక్ష్మి నగర్ పార్క్ ద్వారకా నగర్ పార్క్, శివ దుర్గా పార్క్,చిన్న క్రాంతి కాలనీ పార్క్ నందు ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను ప్రారంభించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు ఈటెల మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలో మరిన్ని పార్కులు, జిమ్‌లు, ఆరోగ్య వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. యువత, మహిళలు, వృద్ధులు అందరు వినియోగించు కునే విధంగా ఈ ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ శైలజ, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు భూక్యా సుమన్ నాయక్, బొమ్మకు కళ్యాణ్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 29) : శంషాబాద్ మండల పరిధిలోని ననాజ్ పూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బహుజన విప్లవ వీరుడు గోల్కొండ సింహం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అనగారిన వర్గాలు బహుజనల ఐక్యత కోసం పోరాడిన నాయకులు గోల్కొండ కోటను ఏలిన వీరుడు మహారాజు శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ .ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి బహుజనుల చైతన్యం కోసం ఎంతో త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు, శంషాబాద్ మండల గౌడ సంఘం, ననాజ్ పూర్ గ్రామ గౌడ సంఘం, అధ్యక్ష కార్యదర్శులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మార్పీఎస్, విహెచ్ పీఎస్,ఎంఎస్పిల సమావేశం



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 29) కందుకూరు ఎమ్మార్పిఎస్, విహెచ్ పిఎస్, ఎంఎస్ పి అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మల్లెపల్లి కృష్ణ తెలిపారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో వి హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలు కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేడు మండల కేంద్రంలోని సామ నర్సింహారెడ్డి గార్డెన్స్ లో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, శ్రీనివాస్ చారి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య, కందుకూరు మండల ఎం ఎస్ పి అధ్యక్షులు గానుగు పేట జంగయ్య, కందుకూరు మండల వి హెచ్ పి ఎస్ నాయకులు దేరంగుల దుర్గాప్రసాద్, పగడాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్‌పై అప్రమత్తం...


పెద్దేముల్ మండల కేంద్రంలో దోమలు మందు పిచికారి చేస్తున్న పంచాయతి, ఆశ వర్కర్లు


బుద్దారంలో మురుగు కాల్వలు శుభ్రం చేస్తున్న పంచాయతి సిబ్బంది


బండపల్లిలో మురుగు నీటిలో మందు పిచికారి చేస్తున్న పంచాయతి సిబ్బంది

- వానాకాలంలో వ్యాదులు ప్రబల కుండా పంచాయతి, వైధ్యాది కారులు ముందు జాగ్రతలు
- మలేరియా, టైఫాడ్, డయేరియ వ్యాదుల నిర్మూలనకు చర్యలు
- వ్యాదులపై ప్రజలు సహకరించాలని అధికారుల వినతి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగస్టు 29)**: వానకాలంలో వచ్చె సీజనల్ వ్యాదులపై వైధ్య, పంచాయతి శాఖ అప్రమత్తమైంది. మలేరియ, డెంగీ,డయేరియా వంటి వ్యాదులను అదిలోనే అడ్డుకట్ట వేసేందుకు సంబందిత అధికారులు ముందస్తు జాగ్రతలు చేపట్టారు. మండల ప్రజలుఎక్కడైన సీజనల్ వ్యాదుల బారిన పడినట్లు సమాచారం వచ్చిన వెంటనే రంగంలోకి దిగి గ్రామాలల్లో దోమల నివారణకు దోమల మందు స్ప్రేలతో పాటు వైధ్య చికిత్సలు చేయిస్తున్నారు. ఈగలు, అపరిశుభ్రత, నీరు నిల్వ ఉండకుండా ,మురుగునీరు కాలువలు పరిశుభ్రంగా ఉండేల పంచాయతి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అంతేగాకుండా పలు గ్రామాలల్లో ఇప్పటి వరకే డేంగి కేసులు నమోదు అయిన సంఘటనలు ఉన్నాయి. ముఖ్యంగా పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైధ్య సేవలు లేక పోవడంతో పలు గ్రామాలల్లో జ్వరాలు, డేంగి, మలేరియ, టైఫాడ్ వచ్చిన రోగులు పట్టణాలకు వెళ్లి చికిత్సలు చేయించుకుంటున్నారు.

సీజనల్ వ్యాదులు ప్రబల కుండా వైధ్య, పంచాయతి అధికారులు గ్రామాలల్లో అవగాహణ కార్యక్రమాలు చేపట్టనున్నారు.గతంలో డేంగీ కేసులు నమోదైన ప్రాంతాలల్లో ఫీవర్ సర్వేను కూడ నిర్వహించేది. కాని పలు గ్రామాలల్లో వైధ్యాధికారులు మాత్రం ఫీవర్ సర్వే పై చేయడం లేదన్న ఆరోనలు వస్తున్నాయి. గ్రామాలల్లో దోమల నివారణపై స్ప్రేలు చేపడుతున్నా ఆశ వర్కర్, ఏ ఎన్ఎంలు తప్ప మిగిత వైధ్యాధికారుల జాడ కనబడటం లేదు. ఇంతకు మండలంలో వారు ఉన్నారా? వారు విధులకు వస్తున్నారా తెలియడం లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.

**సీజనల్ వ్యాదులు ప్రబల కుండా ...**

వాతావరణం చల్ల బడటంతో పాటు ప్రతి రోజు ఓ మోస్తాదు వర్షాలు ముసురు కురియనుంది.దీంతో సీజనల్ వ్యాదులు కూడ ప్రబలే అవకాశాలున్నాయి.ఇప్పటికే పెద్దేముల్ మండ లంలోని పలు గ్రామాలల్లో చలి, జ్వరాలతో ప్రజలు అసుపత్రులకు క్యూ కడుతున్నట్లు తెలస్తుంది.టైఫాడ్ జ్వరాలతో మొదలై సీజనల్ వ్యాదులు విజృంభించే అవకాశం ఉండటంతో వాటిని ఆదిలోనే అరికట్టేందుకు పలు గ్రామాల్లో పంచాయతి కార్యదర్శులు తగు చర్యలు తీసుకోనున్నారు.

**ఈ జాగ్రతలు తప్పని సరి ...**

ముఖ్యంగా వర్షాలు పడుతుండటంతో నీటి కాలుష్యం పెరుగటంతో పాటు డ్రైనేజీ నీరు తాగునీటి పైపులోకి చేరడంతో మలేరియ, కామెర్లు వచ్చె ఆవకాశాలున్నాయి.అందుకోసం, శుభ్రమైన , కాచి వడబోసిన నీటినే తీసుకోవాలి.వర్షపు నీరు నిల్వ ఉండటం మురుగు నీటితో దోమలు వ్యాప్తి చెందుతాయి.దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.వర్షం నీరు నిల్వ ఉండకుండా చుడాలి.భోజనం చేసే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా చేసుకోని భోజనాలు చేయాలి. వేడి వేడి ఆహర పదార్థాలను తినాలి.ఆహర పదార్థాలపై మూతలు సరిగ ఉండేల చుడాలి.పిల్లలకు జ్వరం దగ్గు, జలుబు వచ్చినట్లు అయితే వెంటనే వైధ్యులను సంప్రదించాలని వైధ్యులు సూచిస్తున్నారు.


పెద్దేముల్‌లో మురుగు కాల్వలను పరిశీలిస్తున్న కార్యదర్శి లాలప్ప


మురుగు కాల్వలపై బ్లీచింగ్ పౌడర్ వేస్తున్న దృశ్యం

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ...



వర్షాకాలం పూర్తి అయ్యో వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రోడ్ల పై ఉన్న ఆహర దినుసులు ఎవరు తినకూడదు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వేడి చేసిన తాగునీటిని తీసుకోవాలి. జ్వరాలు, జలుబులు వస్తే వెంటనే ఆరోగ్య కేంద్రంను సంప్రదించాలి. ఎవరు నిర్లక్ష్యం చేయరాదు. గ్రామంలో సమస్యలు ఉంటే పిర్యాదు చేయండి. తప్పకుండా పరిష్కరించేల చర్యలు తీసుకుంటాం. గ్రామ ప్రజలు కూడ సహకారం ముఖ్యం.దోమలు మందులు పిచికారి చేయడం జరుగుతుంది.

లాలప్ప పెద్దేముల్ పంచాయతి కార్యదర్శి

### నిధులు మంజురు చేయాలి ...



ప్రభుత్వం సీజనల్ వ్యాదుల నిర్మూలనపై ప్రత్యేక నిధులు మంజురు చేయాలి. గ్రామ పంచాయతీ లకు బ్లీచింగ్ పౌడర్‌తో పాటు దోమల నివారణ స్ప్రే మందులు పంపిని చేయాలి.గత ప్రభుత్వం సీజనల్ వ్యాదులపై ప్రతి గ్రామ పంచాయతికి ప్రత్యేక నిధులు మంజురు చేసేది. అదేవిదంగా పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గటంల సేవలు అందేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.పూర్తి స్థాయిల్లో వైధ్య సిబ్బందిని నియమించాలి.

శ్రీనివాస్ దుగ్గాపూర్
మాజీ ఉప సర్పంచ్

### సీజనల్ వ్యాదులపై చర్యలు తీసుకుంటున్నాం...



పెద్దేముల్ మండలంలో సీజనల్ వ్యాదులపై ఆరోగ్య శాఖ సిబ్బందిని అప్రమత్తం చేయడంతో పాటు చర్యలు తీసుకుంటున్నాం. పంచాయతి కార్యదర్శులతో కలసి దోమలు మందులు పిచికారి చేస్తున్నాం. గ్రామాలల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలను ప్రజలకు అందుబాటుల్లో ఉండేల చర్యలు తీసుకుంటున్నాం. ఫీవర్ జ్వరాలపై సర్వేలు కూడ చేపడుతున్నాం. జ్వరాలు, జలుబులు వస్తే వెంటనే వైధ్య చికిత్సలు జరిగేల చుస్తున్నాం.వర్షాకాలం పూర్తి అయ్యో వరకు ప్రతి ఒక్కరు తాగునీటిని వేడి చేసి తాగాలి. వైధ్యాధికారులకు సహకరించాలి.

డాక్టర్ బుచ్చిబాబు పెద్దేముల్ డాక్టర్

---

### తాండూర్ శ్రీచైతన్య పాఠశాలలో

## కొలువుదీరిన గణపయ్య..!



**తాండూరు/యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 29)** తాండూరు శ్రీ చైతన్య టెక్నో పాఠశాల యమాజన్యం చిన్నారులతో వినాయకచవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.మహాగణపతిని ప్రతిష్ఠించిన తాండూరు శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు యమాజన్యం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,విఘ్నేశ్వరుడి కరుణకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ప్రతి సంవత్స రం గణపతి పండుగ జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్ర మంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## గుంతలో పడి నర్సుకు గాయాలు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో రోడ్డుమధ్యలో ఉన్న గుంతలో పడి కానుకుంట పీహెచ్‌సీ లో నర్స్‌గా విధులు నిర్వహిస్తున్న స్వర్ణలత తీవ్ర గాయాలకు గురయ్యారు. శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో తన కుమారుడితో ఉద్యోగానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వర్షపు నీటితో గుంత నిండిపోవడంతో అది కనిపించకపోవడం తో ఆమె ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ఆ గుంతలో పడిపోయింది.
ఈ ఘటనలో స్వర్ణలత తీవ్రంగా గాయపడగా, అక్కడే ఉన్న స్థానికులు వెంటనే అప్రమత్తమై ఆమెను కానుకుంట ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించి గాయాలపై కట్టులు వేసి మందులు ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ఆమెను మేడ్చల్ పట్టణంలోని బాలాజీ నగర్లోని తన నివాసానికి తరలించారు.

## సెప్టెంబర్ 1నుండి ఎస్.జి.ఎఫ్ జోనల్ క్రీడోత్సవాలు

### ఎస్.జి.ఎఫ్ జోనల్ కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 29):శామీర్‌పేట జోనల్ స్థాయి క్రీడా పోటీలను సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి తెలిపారు. శుక్రవారం శామీర్‌పేటలో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ వివరాలు వెల్లడించారు.
జగ్గంగూడలోని జీనియస్ గ్రామర్ హై స్కూల్ గ్రౌండ్‌లో ఈ టోర్నమెంట్-కమ్-సెలక్షన్ పోటీలు జరుగనున్నాయని తెలిపారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు చెందిన అర్హత గల క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**పోటీలు:**
అండర్-14 ఇయర్స్, అండర్-17 ఇయర్స్ విభాగాల క్రీడాకారులు వాలీబాల్, ఖో-ఖో, కబడ్డి పోటీల్లో పాల్గొనవచ్చు.
అండర్-14 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 01.01.2012 తర్వాత జన్మించి ఉండాలి. అండర్-17 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 01.01.2009 తర్వాత జన్మించి ఉండాలి.

**ఎంట్రీస్ సమర్పణ:**
శామీర్‌పేట, మూడుచింతలపల్లి పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఈ నెల 30వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు తూముకుంటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో టీం ఎంట్రీస్, ఎలిజిబిలిటీ ఫారంలను సమర్పించాలని కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి పిలుపునిచ్చారు.

# దేవాలయాల అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా

## దేవాలయాలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





ఆమనగల్లుమేజర్ న్యూస్ (ఆగస్టు 29 ): దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అంది స్తానని టాస్క్ సి ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని రాంనుంతల గ్రామ పంచాయతీ లో ని చిన్న తండాలో శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, తాండవాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న తుల్జాభవానీ మాత దేవాలయాన్ని సందర్శించిన అనంతరం, తాండ ప్రజల కోరిక మేరకు ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికిరెండు లక్షల విరాళం అందజేస్తానని ప్రకటించారు. మొదటి విడతగా అరవై వేల చెక్ ను, గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలని, వాటిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని ఆయన చెప్పారు. అనంతరం తండావాసులు ఆయనను పూలమాల లు శాలువాలతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్, మాజీ సర్పంచ్ రవ్వ శ్రీరాములు, జింత నాయక్, పీక్ల నాయక్, పరమేష్, బన్సిలాల్, శాంతి లాల్, నర్రా యాదయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయమార్గం చూపించే విఘ్నేశ్వరుడి కరుణ అందరిపై ఉండాలి

★బాలాపూర్ తాసిల్దార్ ఇంద్రాదేవి కుటుంబ సమేతంగా దర్శనం



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 29):విఘ్నాలను తొలగించే వినాయకుడికి అపూర్వ నీరాజనం, విజయమార్గం చూపించే విఘ్నేశ్వరుడి కరుణ అందరిపై ఉండాలని బాలుపూర్ తాసిల్దార్ ఇందిరా దేవి కోరుకున్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్దిగాంచిన బాలాపూర్ గణనాథుని పూజ సేవా సన్నిధిలో ఎమ్మార్వో ఇంద్రాదేవి కుటుంబ సమేతంగా శుక్రవారం పూజలు నిర్వహించి ఆ దేవదేవ ఆశీర్వాదాలు పొందారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి పలువురు తో కలిసి విచ్చేసిన అతిథులకు శాలువాలతో సత్కరించి, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్ కమిషనర్ ఏ.నాగమణికి వినతి

## సాయి స్మార్ట్ నగర్ కాలనీలో సమస్యలు పరిష్కారానికి కమిషనర్‌కు విజ్ఞప్తి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 29): 16వ డివిజన్ సాయి స్మార్ట్ నగర్ కాలనీలో యు జి డెండర్లు, అవుట్లెట్ టెండర్ ఓపెన్ చేసి మొదలు పెట్టాలని కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులు వాళ్లు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ నాగమణికి వినతి అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ సాయి స్మార్ట్ నగర్ కాలనీలో మంజూరు అయిన టెండర్లు భూగర్భ డ్రైనేజీ అవుట్ లెట్ పనికి టెండర్లు ఓపెన్ చేయక అవుట్లెట్ పని మొదలు పెట్టక చాలా ఇబ్బంది పడుతున్నారని దాని గురించి మున్సిపల్ కమిషనర్ నాగమణిని అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రెడ్డిని డి ఇ వేణుగోపాల్ ని మున్సిపల్ కార్యాలయంలో కలిసి మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ వినతి పత్రం అందజేశారు. అధికారులు సానుకూలంగా స్పందించి డి ఈ వేణుగోపాల్ రెడ్డి సమస్య ఉన్న స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారని మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దార్ల మధు, ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి, కోశాధికారి భాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కళ్యాణ్ పూర్యానాయక్, ప్రవీణ్ రెడ్డి, పర్వతాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, సాయి చారి, రాములు నాయక్, సాయి స్మార్ట్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు

★బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 29):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దావూద్ ఖాన్ గూడ సిరిపురం యాదయ్య క్రీడా ప్రాంగణంలో ఇటీవల వర్షాల కారణంగా పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయని, ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కమిషనర్ సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ప్రజల సౌకర్యవంతంగా ఉపయోగించుకునేలా ప్రాంగణానికి శుభ్రంగా ఉంచేందుకు పర్యావరణ విభాగం, శానిటేషన్ విభాగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 29): షాద్‌నగర్ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతాపోలె ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థినులతో కలిసి గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థినులకు తెలుగు భాష విశిష్టత గురించి వివరించి తెలుగుబాషా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళాశాల తెలుగు అధ్యాపకురాలు రాజేశ్వరి మాట్లాడుతూ తెలుగు తల్లి కీర్తిని గురించి విద్యార్థులకు తెలియజేయడంతో పాటుగా తెలుగు భాషా విశిష్టతను తన పాట, కవితల ద్వారా తెలియజేస్తూ విద్యార్థినులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఆట, పాట, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షురాలు డాక్టర్ డి రమణమ్మ, తెలుగు అధ్యాపకులు పావని, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అతివేగంతో బైక్ ను ఢీ కొట్టిన కారు ప్రమాదంలో యువకుడి మృతి







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 29) ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారి రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన దరువుల శేఖర్ (25) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పట్టణ కేంద్రంలో చికెన్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఆయన దుకాణం మూసివేసి బైక్ పై ఇంటికి బయలుదేరే క్రమంలో నిచౌరస్తా వద్దతన బైక్ టీఎస్07 హెచ్ హెచ్8397తో రోడ్డు దాటుతుండగా, ఏపీ 05 సిహెచ్9999 నెంబర్ గల ఇన్నోవా కారు కల్వకుర్తి నుండి హైదరాబాద్ వెళ్ళే మార్గంలో అతివేగంగా వచ్చిన కారు బైక్ ను ఢీకొట్టడంతో తలకుతీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన వివరించారు. మృతుని తండ్రి చెన్నయ్య ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# నేడు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు29): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 30వ తేదీ శనివారం ఉదయం 11.30లకు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో లక్ష్మీ అనురాధ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రదర్శించడం జరిగిందని, ఈ విషయమై 30వ తేదీన నిర్వహించే సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని ఎంపిడివో కోరారు.

# అన్ని రంగాలలో నైపుణ్యత సాధించినప్పుడే అంర్జాతీయ ఖ్యాతి

**- జే.ఎన్.టీ.యూ.హెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వర రావు**

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 29) :** వివిధ రంగాలలో కెపిఆర్‌ఐటి యాజమాన్యం అందిస్తున్న నైపుణ్యతలను అందిపుచ్చుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని జె.ఎన్.టి.యూ.హెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర రావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘణపూర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శుక్రవారం జరిగిన ఓరియంటేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ మేరకు వెంకటేశ్వర్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో నైపుణ్యత సాధించినప్పుడే నూతన ఆవిష్కరణలతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చునని అన్నారు. అనంతరం గౌరవ అతిధి క్యాప్ జెమినై డైరెక్టర్ రాధిక గజేంద్ర మాట్లాడుతూ పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యతను సాధించాలని సూచించారు. కెపిఆర్‌ఐటీ చైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం కళాశాలకు వచ్చే విధంగా యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, విద్యార్థులకు అన్ని రంగాలో నైపుణ్యత పెంపోందించే విధంగా యాజమాన్యం



కృషి చేస్తుందని, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విద్యార్థులకు కావాల్సిని ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులు డాక్టర్ జి.వి.కె.రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, కెపిఆర్‌ఈఎస్ డైరెక్టర్ స్ట్రాటజీ కొమ్మూరి దివ్య శ్రీ, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనాథ్ కశ్యప్, వివిధ విభాగాలా అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం కోసం భారీ బందోబస్తు...

- **ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**
- **నిమజ్జనంకు అన్నీ ఏర్పాట్లు**
- **మూడు వందల మందితో బందోబస్తు**
- **జిల్లా ఎస్.పి నారాయణ రెడ్డి**

తాండూరు ,మేజర్ న్యూస్ (ఆగస్టు 29):తాండూరు పట్టణంలో రేపు ఆదివారం నాడు జరుగనున్న వినాయక నిమజ్జనం కోసం భారీ పోలీస్ బందో బస్తూ ఏర్పాటు చేసినట్లు, నిమజ్జనం ను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని అని వికారాబాద్ జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. నిమజ్జనం ఏర్పాట్లకు సంబంధించి శుక్రవారం నాడు ఆయన తాండూరు డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, రూరల్ సీఐ నగేష్, తదితరులతో కలిసి తాండూరు పట్టణ సమీపంలోని కొకట్ కాగ్నా నది ప్రాంతాన్ని విజిట్ చేశారు. తాండూరు టౌన్ నుండి వినాయకులను తరలించే రూట్, నిమజ్జనం చేసే ప్రాంతాన్ని, నిమజ్జనం స్థలం దగ్గర ఏర్పాటు చేసే బరికెట్లు, కరెంట్ సదుపాయాల, గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో ఉండాలి అని అన్నారు. నిమజ్జనం కు సంబంధించి దాదాపుగా మూడు వందల మంది పోలీస్ లతో బందో బస్తూ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇందులో నాలుగురు డి ఎస్ పిలు, పది మంది సీఐలు, ఇరవై ఐదు మంది ఎస్ఐ లతో పాటు ప్రత్యేక పోలీస్ బృందలు ఉంటాయి అని అన్నారు. ఎప్పటిమాదిరిగానే ఈ సరి కూడా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి అని అన్నారు. ఎవరైనా రెచ్చ గొట్టే చర్యలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు ఉంటాయి అని ఎస్ పి నారాయణ రెడ్డి



నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి, తదితరులు.



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి , విద్యుత్ శాఖ డి ఈ ఈ బాను ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# బోజ్జ గణపయ్యకు ఘనంగా పూజలు

**– తింసాన్‌పల్లిలో అన్నధానం చేపట్టిన వెంకటరెడ్డి**



పెద్దేముల్ మండల కేంద్రంలో పూజలు అందుకుంటున్న బోజ్జ గణపయ్య

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 29)ః



**పెద్దేముల్ మండల తింసాన్‌పల్లిలో పూజలు చేస్తున్న భక్తులు**

బోజ్జ గణపయ్యకు (శుక్రవారం )మూడవ రోజు భక్తులు పెద్దేముల్, తింసాన్‌పల్లి, గాజీపూర్, మారేపల్లి, మంబాపూర్, ఇందూరు, తట్టెపల్లి, జనగాం, రుద్రారం, గోపాల్‌పూర్, నాగులపల్లి, అడ్కిచెర్ల, కందనెల్లి, బుద్దారం, కందనెల్లితండా, జైరాంతండాతో పాటు పలు గ్రామాలల్లో భక్తులు ఘనంగా పూజలు చేపట్టారు. వినాయక మంతపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి అన్న ధాన కార్యక్రమాలు నిర్వహించారు.వాడ వాడన ప్రతిష్టించిన గణపయ్యలకు భక్తులు ఉదయం, సాయంత్రం పురోహితులచే ప్రత్యేక పూజలు చేయించారు. పెద్దేముల్ మండల తింసాన్‌పల్లి గ్రామంలో వెంకటరెడ్డి వినాయకుడికి పూజలు చేసి గ్రామ ప్రజలకు, భక్తులకు అన్నధానం చేశారు.ప్రతి ఏటా గ్రామంలో అన్నధాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియచేశారు. మండలంలోని కోన్ని గ్రామాలల్లో వినాయక నిమర్జనం చేపట్టగా, మరి కోన్ని గ్రామాలల్లో ఐదు, లేదా తోమ్మిది, 11రోజులకు వినాయక నిమజ్జనం చేయడం జరుగుతుందని భక్తులు తెలియచేశారు. ఇందుకు పెద్దేముల్ పోలీస్‌లు కూడ గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది..: ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగష్టు 29): నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది అని మేడ్చల్ జిల్లా ఆర్టిఏ నెంబర్ భీమిలి జైపాల్ రెడ్డి అన్నారు.మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పొన్నాల్ గ్రామానికి చెందిన రగిరి బాల్ నరసింహ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, మంజూరైన రూ. 42,500/– ల చెక్కును శుక్రవారం పొన్నాల్ మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్ తో కలిసి బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ,...... ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనివ్వాలి...

**అలియాబాద్ మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి**



**శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగష్టు 29):**
ప్రభుత్వ పాఠశాలలకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని అలియాబాద్ మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపాలిటీ ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు బీరువాను మరియు విద్యార్థులకు టై లను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్,గాదె వెంకటేష్, మాజీ వార్డ్ సభ్యుడు గోపి, ఉపాధ్యాయురాలు నిహారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆలయాల అభివృద్ధి...

- **శ్రీ విష్ణు శివాలయం రాజగోపురం, పుష్కర ఘాట్ నిర్మాణ పనులు ప్రారంభం...**
- **ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్**



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (ఆగష్టు 29):**
ఆలయాలు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు.శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి లో అతి పురాతన మైన శ్రీ అక్కన్న మాదన్న లు నిర్మించిన శ్రీ విష్ణు శివాలయం రెండు రాజగోపురాలు, పుష్కర ఘాట్, పుష్కరిని, నిరాలి మండపం వంటి నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా నర్సిములు యాదవ్ మాట్లాడుతూ..... ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయానికి 50 లక్షలు మంజూరు చేయించడం తో వాటి నిర్మాణ పనులు ప్రారంభించమని తెలిపారు.

ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ బొద్దుల నిర్మల వెంకటగిరి ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, నాయకులు బండి జగన్నాథం,వంగా లక్ష్మారెడ్డి, యాదగిరి, వేణుగోపాల్ రావు, బస్వారెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి, జెర్రిపోతుల నర్సింలు, మల్లేష్, కీసరి నరసింహులు , లక్ష్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కటికల గోపి ముదిరాజ్,దుర్గం ప్రవీణ్, దేవాలయ అసిస్టెంట్ ఇంజనీర్, స్తపతి, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాపై రైతులు అవగాహన కలిగి ఉండాలి..

**-జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం**



నానో యూరియా గురించి అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం.

వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు 29): నానో యూరియా పై రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం అన్నారు. శుక్రవారం మండలంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పరిగి వ్యవసాయ సహాయ సంచాలకురాలు లక్ష్మీ కుమారితో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు నానో యూరియా వాడకం పెంచుకోవాలని రైతులకి సూచించారు. నానో యూరియా వాడటం వల్ల నత్రజని వృధా కాకుండా అరికట్ట వచ్చని, తద్వారా పోషకాలు మొక్కకు నేరుగా ఆకుల ద్వారా అందుతాయని సూచించారు. మొక్కకు నత్రజని పోషకాలు నేరుగా అందిస్తుంది, నానో యూరియా పర్యావరణానికి అనుకూలమైనది అని తెలియజేశారు. లీటరు నీటికి 2 నుండి 4 మిల్లీ లీటర్ల నానో యూరియా కలిపి పిచికారి చేసుకోవచ్చు. తద్వారా ఎకరానికి 500 మిల్లీ లీటర్ల నానో యూరియా సరిపోతుంది. దీని ధర కూడా 500 మిల్లీ లీటర్ల బాటిల్‌కి 225 రూపాయలు మాత్రమే అని తెలిపారు. మండలానికి రేపు 2 లారీల యూరియా వస్తోందని, దానిని రైతులకి ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, ఎటువంటి లింకులు పెట్టకుండా అమ్మాలని, ఎవరైనా అధిక ధరలకి అమ్మితే అట్టి డీలర్ల లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వీరస్వామి, ఏఈఓ బాబు, నికిత, సాయి తేజ పాల్గొన్నారు.

# ఓటర్ల ముసాయిదా జాబితాల్లో తప్పులు : మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 29)**ః దోమ గ్రామపంచాయతిలో వార్డ్ వైస్ డిస్ప్లే చేసిన ఓటర్ల ముసాయిదా జాబితాల్లో అన్ని తప్పులే జరిగాయి అని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన మీడియాకు ఒక ప్రకటన ద్వారా దోమ గ్రామపంచాయతీ పరిధిలోని తమ నివాసం ఉండే ఆరవ వార్డ్ ఓటర్ లిస్ట్ ను పరిశీలించగా వార్డ్ మధ్యలో ఉన్న నివాస గృహాలకు చెందిన దాదాపు 80 ఓట్లు ఇతర వార్డులో వచ్చాయి అలాగే మరో రెండు వార్డులు ఏడు నాలుగు వార్డుల ఓటర్ లిస్ట్ లు పరిశీలించగా దూరంగా ఉండే ఇళ్ల ఓటర్లను చేర్చారు. ఈ విషయంను ఎంపీడీఓ గామ్య పంచాయతీ కార్య దర్శి దృష్టి కి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఒక వార్డ్ లో చేసిన తప్పుతో గ్రామపంచాయతి ఓటర్ లిస్ట్‌లు మొత్తం తప్పుగా చేసారు ఈ విషయం పై అధికారులు స్పందించి పాత వార్డుల వారిగానే పెరిగిన ఓటర్లతో ఇళ్ళు ఉన్న చోటనే అదే వార్డ్‌లో ఓటు వేసుకునేలా అవకాశం కల్పించాలని మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి ఎంపీడీఓ ను కోరారు. ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా కొత్త ఓటర్ల ను చేర్పించడం చనిపోయిన వారిని డిలీట్ చేయడం డబల్ ఓట్లను గుర్తించడం శాశ్వతంగా వెళ్లిన ఓటర్లను గర్తించి వారి అనుమతి తో వారి ఓట్లను తొలిగించడం వంటి పని నీ బీఎల్ఓ లతో చేయించే పర్యవేక్షణ అధికారి తప్పిదాల వల్ల దోమ గ్రామపంచా యతి ఓటర్ల జాబితా తప్పుల తడక గా మారిందని రాజిరెడ్డి పేర్కొన్నారు. నివాసం ఉండే చోటా ఓటర్ ఆ వార్డులో ఓటు వేసు కునే పరిస్థితి కల్పించని దుస్థితి లో ఓటర్లు ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేసారు. పక్క గ్రామపంచాయతీ లో మృతి చెందిన ఓటరు కూడా దోమ వార్డ్‌లో ఓటరు గా నమోదు అయ్యారు ఓటర్లు అందరు తమ ఓటు తమ వార్డ్ లో ఉందా లేదో చూసుకోవడానికి విస్తృత ప్రచారం చేయాలనీ కె.రాజిరెడ్డి కోరారు.

# గొర్రెల కాపరులని పరామర్శించిన జిల్లా కురుమ సంఘం నాయకులు...

- **ప్రమాదానికి కారణమైన వాహనాన్ని త్వరగా పట్టుకొని న్యాయంగా చేయాలని పోలీసులకు వినతి**
- **బాధితులని ప్రభుత్వం ఆదుకోవాలి**



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (ఆగస్టు 29):** ఇటీవల గుర్తుతెలియని వాహనం ఢీకొని 70 గొర్లు మృతి చెందిన ఘటన,మండల పరిధిలోని నాందర్పూర్ గ్రామానికి చెందిన, కురువ కులానికి చెందిన గిర్మీ మల్కప్ప, రాయి కంటి ఎల్లప్ప, కావడంతో, విషయం తెలుసుకున్న బాధితులను జిల్లా కురుమ సంఘం నాయకులు శుక్రవారం నాడు పరామర్శించారు. వినాయక చవితి రోజు బీజాపూర,హైదరాబాద్ 163 జాతీయ రహదారి బొంరాస్ పేట్ పెద్ద చెరువు దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు రైతులకు చెందిన 70 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో 15 గొర్రెలు మృతుతో పోరాడుతున్నాయి. ఈ ఘటన జరిగిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా కురువ సంఘం నాయకులు శుక్రవారం నాడు బాధితుల స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను, జరిగిన దుర్ఘటన గురించి ఆరా తీసి అడిగి తెలుసుకుని ఓదార్చారు. బాధితులకు ధైర్యం చెప్పి రాష్ట్ర కురుమ సంఘం తరపున సహాయ అందించే ప్రయత్నం చేస్తామని, ఎప్పుడు ఎలాంటి ఆపదొచ్చిన కురవ సంఘం తరపున రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ఎల్లప్పుడు అండ ఉంటుందని మనోధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. త్వరలో రాష్ట్ర నాయకులు చీఫ్ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కురువ సంగం రాష్ట్ర అధ్యక్షుడు ఎగే మల్లేశం,షఫర్డ్ ఆల్ ఇండియా తెలంగాణ శాఖ అధ్యక్షుడు పుప్ప నాగేష్ అన్న, మాజీ ఓఎస్డి నరసింహ, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు పి,పి సదానందం, తదితర రాష్ట్ర నాయకులు త్వరలో బాధితుల కుటుంబ సభ్యులను కలిసి రాష్ట్ర కురుమ సంఘం తరపున ఆర్థిక సాయం అందించినట్లు సంఘం నాయకులు తెలియజేశారు. ఈ ఘటనను రాష్ట్ర నాయకుల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు నాయకులు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు గండిర్ నరసింహులు గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, పి ఎస్ ఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్ లతో కలిసి, స్థానిక బోంరాస్ పేట్ ఎస్ఐ బాల వెంకట రమణను, కలిసి ఈ ప్రమాదానికి కారణమైన వాహనాన్ని త్వరలో గుర్తించి పట్టుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కురువ సంఘం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పశు వైద్య అధికారి డాక్టర్ ప్రమీల ను కలిసి బాధితులకు పశుసంవర్ధక శాఖ నుండి, రావలసిన ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా చూడాలని సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం నాయకులు మాజీ ఎంపీడీవో వెంకటేశం, కురువ శ్రీశైలం, కురుమ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు గోపాల్, నర్సింలు, వెంకటేష్ , భూపాల్, బర్ల శివరాజ్ ,టి రమేష్, దొడ్డి పి వీరన్న ,వెంకటన్న, శివరాం, ఒగ్గు కళాకారుడు ఒగ్గు బీరు, మల్లేష్, కిష్టప్ప, శేఖర్, తదితర సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 29)ః దోమ మండల పరిధిలో ని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి పరిశీలించడం జరిగింది.ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చినవారు తొందరగా బేస్మెంట్ పూర్తిచేయాలనిసూచించారు .ఇందిరమ్మ ఇల్లు వచ్చి ఇప్పటికీ పూర్తి కానీ ఇండ్లు తొందరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు పి రాఘవేంద్ర రెడ్డి తెలియజేశాడు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసినవారికి లబ్ధిదారులకు ఫస్ట్ విడతలో 1 ఒక లక్ష రూపాయలు మీ యొక్క అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ కార్మికులందరు సదస్సుకు సిద్ధం కావాలి






**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్ట్ 29):** కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ మున్సిపల్ కార్మికులందరు ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐ ఎఫ్ టి యు నేతలు పేర్కొన్నారు. శుక్రవారం నాగారం వాటర్ ట్యాంక్ వద్ద కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ కై ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 7వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర సదస్సుకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరితో పాటు గ్రామపంచా యతీ మరియు మున్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున్న తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రచారంలో నాగారం మున్సిపల్ నాయకులు మహేష్, యు. స్వామి, జి. వీరస్వామి, సిహెచ్. రవి, జి. సతీష్, విశాల్, రాజు, బాలయ్యలతో పాటు ఐఎఫ్‌టియు నాయకులు పి. శివబాబు, బి.యాదయ్య పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు

- **విద్యార్థినిలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన**
- **తాండూరు ప్యానెల్ న్యాయవాది జిలాని**



తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 29) తాండూరు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు,ఈ సందర్భంగా తాండూరు ప్యానెల్ న్యాయవాది జిలాని న్యాయవాదులు సుదర్శన్ ఆనంద్ మాట్లాడుతూ..విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల విద్యార్థులు తప్పనిసరిగా ఉచిత నిర్బంధ విద్యను అభ్యసించాల ని అన్నారు. ఆర్టికల్ 21.. ప్రకారం భారత రాజ్యాంగం విద్యార్థులకు విద్య ప్రాథ మిక హక్కు కల్పిస్తుందని అన్నారు.విద్యార్థులు పాఠశాలలో క్రమశిక్షణ గా ఉండాలని ఎవరు కూడా ర్యాగింగ్ కు పాల్పడకూడదు అని ఇది చట్టరీత్యా నేరమని రుజువైతే చర్య తప్పదని అన్నారు. విద్యార్థినిలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు చదువుకోకుండా బాల కార్మికులు పనిచేస్తూ ఎక్కడైనా కనిపిస్తే చైల్డ్ లైన్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు,డీన్ ప్రభాకర్ కోర్ట్ సిబ్బంది ప్రేమ్ కుమార్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.